# **REPUBLIC**

(Telugu Feature)

*Story/Dialogues - Deva Katta*
*Screenplay - Deva Katta/Kiran Jay Kumar*
*Assistant Screenplay - Satish Botta*

SC-1 EXT. THELLERU LAKE : OVERTURE

ARIEL VIEW OF THE PRISTINE THELLERU LAKE IN BLACK & WHITE.

As we push down, color transcends into the visual as it transcended on celluloid. Thelleru transitions (CGI) from it’s pristine state to the current state as we get closer and closer, increasing sounds of life; bird chirpings etc.

The morning fog clears as the sun rays intensify. More and more birds crisscrossing
As we get closer to the lake, we see many bunds dissecting the lake.
On one of the bunds, a Tata pick up truck is searing through, raking dust.
The truck takes turn  and comes to  halt by a tank bund. The driver,passenger and a helper in stained clothes get down and unload a big blue drum, they carry it closer to the edge of the bund and tilt the drum into the lake.

CAM LOW ANGLE AS A BROWN COLOR LIQUID DROPS IN SLO MO, GO PRO DROP INTO LAKE IN LIQUID POV

SC-2 INT. UNDERWATER/LAKE - DAY : THE DEVIL FISH

CUT UNDER THE LAKE AS THE BROWN WATER SPREADS, A BUNCH OF FISH FLOCK IN TO TASTE THE BROWN WATER.

NARRATOR (V.O.)
ఈ చెరువులో రెండు రకాల చేపలున్నాయ్! పాచీ పరకలు తిని బతికే vegetarian చేపలు, పూచి పురుగులూ తిని బతికే non-vegetarian చేపలు..

Fish feeding on the flora fauna under the lake bed..

VISUALS (CGI) OF A TEAM (THREE - ONE BIG AND TWO SMALLER) DEVIL FISHES ENTERING THE WATERS

THE COMMON FISH TURN AROUND RUN AWAY LOOKING AT THE DEVIL FISHES, THE DEVIL FISHES CHASE AND START ATTACKING THE COMMON FISH.

NARRATOR (V.O.) (CONT'D)
కొన్ని unnatural conditions లో, మూడో రకం చేప చేరుతుంది...devil fish!
(MORE)

NARRATOR (V.O.) (CONT'D)
చుట్టూ ఉన్న చేప జాతులన్నిటినీ తింటూ, అవి అంతరించిన తరవాత, తమ జాతి చేపల్నే తింటూ...

Now, only Devil Fishes are left in the lake, the small Devil Fishes start attacking the big Devil Fish..

NARRATOR (V.O.) (CONT'D)
..చివరికి చెరువులో ప్రాణమే మిగలకుండా చేసే, devil fish!

There is only one Devil Fish left in the pond searching for food..

The lonely devil fish drops dead on the lake bed..

...INTER CUT WITH THE SILHOUETTE SHOT OF A 60 YEAR OLD LADY, LYING IN ICU, BREATHING HEAVY--MONITORS IN SHALLOW FOCUS

CROSSFADE

ON SCREEN:

"In our age, there is no such thing as keeping out of politics" - George Orwell

CROSSFADE

SC-3 INT/EXT. MULTIPLE - DAY/NIGHT : THE SOCRATIC MIND

LOCATION: SCHOOL - EXAMINATION HALL

An invigilator is strolling around observing the class room, a bunch of 8th graders are writing exam, ABHI (13) is one among them, writing at jet speed, the voice over continues..

NARRATOR (V.O.)
వీడి పేరు అభి, అభిరాం! శాపమో వరమో తెలీదు కానీ, చిన్నప్పట్నుంచి వీడేం చదివినా చూసినా గుర్తుపెట్టుకోడానికి పెద్ద కష్టపడక్కర్లేదు!

Abhi keeps writing unflinched while a boy, (DEEPAK, 13) is poking him from behind with a pen,

DEEPAK (13)
అరే xerox...రే xerox, చూపీరా...నీయబ్బా, time అయిపోతోంది చూపిరా..!

Abhi turns around, flashes the answer sheet, and gets back to writing again.

Deepak is pissed..

DEEPAK (13) (CONT'D)
ఏమీ కనిపీలేదురా..

ABHI (13)
Xerox అన్నావ్ కదా, అంతే time ఇస్తుంది మరి!

INT. CLASSROOM - MORNING: "THE CORRECTOR"

Cut to a teacher writing on board, "Algebra is a Latin word"

NARRATOR (V.O.)
general గా class room లో అందరూ తప్పులు చేసి దెబ్బలు తింటుంటారు, కానీ వీడు మాత్రం...

Abhi stands up from behind, looking at the board

ABHI (13)
Sir Algebra is Arabic word, not Latin. It means “reunion of broken parts”

Teacher turns around, in ire.

JUMP CUT TO ABHI'S HAND STRETCHED, GETTING CANED BY THE TEACHER

TEACHER
Wikipedia knowledge తో classroom లో టీచర్లను తప్పు పట్టడమే పని, పెద్ద Einstein అనుకుంటున్నావా?

Focus shift onto Abhi displaying no reaction for pain,

teacher drops the cane on floor mumbling..

TEACHER (CONT'D)
Arrogant idiot!

EXT. TEMPLE - EVENING: SCIENCE VS RELIGION

NARRATOR (V.O.)
చుట్టూ ప్రపంచంతో తనకున్న gap ని close చెయ్యడానికి చిన్నప్పట్నుంచి try చేస్తునే ఉన్నాడు!

CLOSE UP OF GANESHA STATUE ABSORBING MILK FROM A SPOON. A BUNCH OF DEVOTEES IN A LONG QUEUE AWAIT THEIR TURN TO OFFER MILK...

Pan to Abhi reciprocating the same activity on a stone, explaining to Deepak

ABHI
పాలు రాయి తాగుతోందిరా, వినాయకుడు కాదు! దీన్ని capillary action అంటారు..!!
(deliberately loud)
అంతా పిచ్చోళ్ళురా!

Offended, Devotees turn to Abhi, Dasaradh is one among them

INT. DASARADH HOUSE - NIGHT: SOCRATES ?

Jump cut to Dasaradh squeezing Abhi's ear, pointing warning finger

DASARADH
ఎక్కడ ఏం వాగాలో తెలీదా? జనాల నమ్మకాన్ని question చెయ్యడానికి నువ్వేమైనా పెద్ద సోక్రటీస్ అనుకుంటున్నావా? మాటకి mind కి మధ్యలో filters ఉండవా...?

Abhi looking naive,

ABHI
నిజాన్ని filter చేస్తే అబద్ధమౌతుంది! అంటే మీరు నన్ను అబద్ధం చెప్పమని కొడుతున్నారా?

Baffled, Dasaradh cannot say anything,

NARRATOR (V.O.)

INT. DASARADH'S HOUSE - MORNING: FAMILY

Camera follows KAMALA(38) enters with a coffee cup and places it on table. Dasaradh, reading newspaper picks the coffee..

NARRATOR (V.O.)
ఈయన పేరు Mr. Dasaradh!

Camera pan to late SHYAMALA photo frame

NARRATOR (V.O.) (CONT'D)
అభి అమ్మ చనిపోయిన తరవాత

and pan back to Kamala and follows her...

NARRATOR (V.O.) (CONT'D)
వాడికో అమ్మ కావాలని, కమలని పెళ్ళి చేసుకున్నారు!

Kamala joins PALLAVI(18) in front of mirror and starts grooming her hair

NARRATOR (V.O.) (CONT'D)
కమల వాళ్ళ ఆయన చని పోయిన తరువాత తన కూతురికి కూడా ఒక నాన్న కావాలని, Dasaradh ని పెళ్ళి చేసుకుంది!

NARRATOR (V.O.) (CONT'D)
సవితి తల్లి కదా వీడి problems అన్నీ తనతో అనుకుంటున్నారేమో, కాదు!

Cut to Abhi, sitting in front of an open CPU, repairing it

Dasaradh's feet enter the frame, Abhi looks with penitence.

INT. DASARADH'S HOUSE - HOME OFFICE

Dasaradh is working in his home office, he picks the top file and flips, keeps it aside and checks the next one, finds a 500 note, drops the note in the drawer, signs the file and gets to the next file. There is a handicap man--with one hand--standing in front of the omitted file,

NARRATOR (V.O.)
Dasaradh ఒక average group one gazetted officer! అంటే, ఆయన నోటితో లంచం అడక్కుండానే మీ చేతులారా లంచం ఇచ్చేట్టు ఆయన చేతులు పని చేస్తాయ్!

The handicap man places a crumpled 100 rupee note on the table, Dasaradh takes his file, signs and gives it back. The handicap man leaves carrying the file. We reveal Abhi watching his father...

Dasaradh notice Abhi staring at him

DASARADH (38)
ఏరా డబ్బులు ఏమన్నా కావాలా ?

Abhi pulls out some cash from his pocket and places on table.

ABHI (13)
ఇవ్వాళ నుంచి నేను తినే తిండికీ, మీ ఇంట్లో ఉన్నందుకు fee!

Dasaradh looks at the note and looks up at Abhi

DASARADH
ఎక్కడ సంపాదించావ్?

A bunch of students dispersing from Abhi's room behind

KIDS
Bye teacher, thank you teacher, see you teacher!

Dasaradh hides his pride,
ఈంచి   ఈ రోజు corruption free Mr. Dasaradh!

Dasaradh is appalled.

NARRATOR (V.O.)
నాన్నతో వాడికున్న disconnect నీ frustration నీ మొత్తం పుస్తకాల మీద పెట్టాడు!

INT. DASARADH'S HOUSE - STUDY ROOM

STOP BLOCK SHOTS OF ABHI STUDYING VARIOUS BOOKS IN VARIOUS POSITIONS IN HIS ROOM

INT. DASARADH'S HOUSE - THRESHOLD

CUT TO a courier boy staring into a bunch of envelopes in his hand (MIT ISO letter, UPPSC interview call, CAT results, CA results etc.)

COURIER BOY
(casual)
ఇలా దేశంలో ఉన్న exams అన్నీ రాస్తూ time waste చేసే బదులు ఏదో ఒక exam మీద focus చేస్తే పాస్ అవుతాడు కదమ్మా ?

Kamala receiving the envelopes

KAMALA
ఇవన్నీ వాడు పాస్ అవలేదని ఎలా అనుకున్నావ్?

Beat.

COURIER BOY
ఓః, అయితే clarity లేదన్నమాట!

Kamala displays covers with both hands; MIT cover, IAS COVER plus others

KAMALA
ఇది వాడి కోసం రాసింది
(MIT cover)
ఇవన్నీ
(IAS plus others)
వాడి ఈగో కోసం  రాసినవి ! వాడు clear గానే ఉన్నాడు, వాడి చుట్టూ ఉన్న ప్రపంచమే, confusion లో ఉంది!

pak screams in panic and leads the gang into a school

EXT. POLLING SCHOOL - DAY : INCITING INCIDENT

Deepak manages to turn into the school where people are lined up to vote, friends follow in bikes

Abhi gets down and plants the cricket gear on the backseat, they all get in line looking around at the election atmosphere, Abhi stand last guarding behind Deepak.

EXTREME TIGHT ON ABHI'S EYES OBSERVING THE BUSY POLLING AMBIANCE

The school yard is bustling with men and woman walking in and out of the booth--cutaways; A good looking young man wearing goggles carrying a 100 year old lady who is also wearing goggles, a handicap beggar is dropped in an innova

A voter comes out of the booth, turns to right, raises his thump, turns to left and raises his other thumb. Both party cadre look confused about his signal.

RANGA
రేయ్.. ఓటు ఎవరికేసావ్?

CONFUSED VOTER
మీకే వేసాన్న..

Deepak turns to a middle age lady in the ladies line next to him

ABHI
అక్కా, అక్కో ఎవరికేస్తున్నవేంటి  ఓటు?

VOTER LADY 1
విశాఖా వాణి పార్టీకి

DEEPAK
ఎంతిచ్చిందేంటి అక్క?

VOTER LADY 1
ఓటుకి అయిదు వేలు

DEEPAK
CM గారేమీ ఇవ్వలేదా?

VOTER LADY 1
CM పది వేలిచ్చాడు!

DEEPAK
మరి లెక్క ప్రకారం ఆయనకే ఎయ్యాలిగా?

VOTER LADY 1
ఆయనకి రెండు సార్లేశాం కద బాబూ, అక్క కొత్తగా పార్టీ పెట్టింది, ఆమె కుడా ఏం ఇస్తాదో చూద్దామనీ..

DEEPAK
అబ్బో...బాగ తెలివిగున్నారు అక్క మీరు..

Abhi refers to a candidate on ballet paper

ABHI
రాంప్రకాష్ గారు IAS చదువుకున్నారు, ఆయనకెందుకెయ్యట్లేదు?

VOTER LADY 2
ఆడు ఓటుకి వంద కూడా ఇవ్వలేదు
ముదనష్టపోడు, ఆడ్ని గెలిపిస్తే ఏం పీకుతాడు?

Deepak looks at Abhi with a sarcastic glee

DEEPAK
(with Abhi)
అదీ రా , డబ్బులివ్వకపోతే ఓడిపోవడం
guarantee, ఒక వేళ ఇచ్చినా గెలుస్తామనే
గారంటీ లేదు!
Power of democracy మామ్స్!!

ABHI
బుధ్ధుంటే ఆ లీడర్ లందరూ కలిసి అసలు
డబ్బులివ్వడం ఆపెయ్యాలి! లేదంటే అందరి
దగ్గరా తీసుకుని, ఇష్టం వచ్చినోళ్ళకి ఓటేస్తారు!
That's also power of democracy
మామ్స్!

It's Deepak's turn to enter the booth. He shows the slip and goes inside.

Abhi shows his slip to the agent. The agent looks at the voter list back and forth and looks back at Abhi

POLLING AGENT
Ravuri Deepak

POLLING AGENT (CONT'D)
నీ ఓటు already వేశావ్ గా, పక్కకెళ్ళు!

Abhi displays all his fingers instantly,

ABHI
ఇంకుందా?

POLLING AGENT
(observing)
లేదు!

ABHI
Face match అయ్యిందా?

Agent glances at Abhi's photo in the voter list

POLLING AGENT
అయ్యింది

ABHI
అంటే నా vote clear గా రిగ్ అయినట్టేగా?

Polling agent look nervous, Abhi turns around and declares

ABHI (CONT'D)
బాబూ, బూత్ రిగ్ అయ్యింది! అందరూ
ఇంటికెళ్ళిపొండి!

Agent gets up screaming, Police personal come forward.

POLLING AGENT
ఏయ్.. ఆగండి! ఆగండి! ఎవరూ వెళ్ళొద్దు!
ఏంటి ఎదవ వేషాలు ? Rule ప్రకారం nee
vote missayithey tendered ballot
sign చేసి pakkakellaali pakkakellu!
(points to tendered ballet)

ABHI
నా ఓటు మిస్ అవ్వలేదు, clear గా రిగ్
అయ్యింది! బూత్ ఎలా continue చేస్తారు?

A goon from a gang on the sideline steps forward

GOON 1
ఎయ్ బూత్ ఆపడానికి నువ్వెవడ్రా?

ABHI
అడగడానికి నువ్వెవడ్రా? Polling officer ?
Kaadu ga?

Beat.

An air of tension between Abhi and the goons

ABHI (CONT'D)
concerned officer ని పిలవండి!
అప్పటిదాకా పోలింగ్ జరగడానికి లేదు!

DASARATH
Any problem ?

Deepak comes back and nods at Prakash questioningly

PRAKASH
ఆడి ఓటు ఎవడో ఏసేశాడు!

Deepak looks at Abhi

Dasaradh walks into the scene,

ABHI
ఓ, తమరేనా aa concerned polling
officer-uu? ఈసారి ఏ పార్టీకి అమ్ముడు
పోయారో?

Dasaradh looks around embarrassed, steps close to Abhi

DASARADH
అరే నీ తిక్క చూపడానికిది place కాదు,
Tendered Ballet sign చేసి తప్పుకో!

ABHI
Tendered ballet meeda sign
cheyyadam ఏంటి? ఓటు రిగ్
అయ్యిందంటుంటే? ఎన్నియినయో ఎవడికి
తెలుసు? Booth agalsindhey

Abhi stand firm and defiant, Deepak tries to convince

DEEPAK
అరే, దీన్ని పెద్దది cheyyeaku raa!
Veldham padaraa!

ABHI
(warning)
రెయ్ నేనేం చేస్తున్నానో నాకు తెలుసు, nuvvu
moosko!

Deepak backs off.

The goon gang steps forward and try to move Abhi out of the line, physically

RANGA
ఏంటి ఎక్స్ట్రాలు చేస్తున్నావ్, తప్పుకో!

DEEPAK
మధ్యలో మీరెవర్రా..?

Abhi and his friends oppose the goon's force, soon it turns into a fist fight

MR. DASARADH
ఆపండి, ఆపండి..!

Dasaradh fails to control them. Both groups clash into each other intensely; rowdies and police on one side, Abhi & his friends on the other.

Moments later, collector convoy reaches the spot, collector VIJAY KUMAR (45) gets down

Joined by Dasaradh, he gets in the middle, separating both the groups.

Moments of tension as both groups stand off facing each other, Abhi is bruised and his clothes are torn, so are his friends

COLLECTOR VIJAY
issue ఏంటి?

GOON 1
తొక్కలోది ఆడొక్కడి ఓటు మిస్సయ్యిందని
polling mottham  apeyyamantunnadu
సర్!

ABHI
మిస్ అవలేదు, రిగ్ అయ్యింది!

Collector Vijay turns to Abhi

COLLECTOR VIJAY
Hey ఓటు rig అయితే  rule prakaaram
tendered ballet meeda santhakam
,anthey gaani ఇలా గొడవ చెయ్యకూడదు!

ABHI
ఒహో డెబ్బై మూడేళ్ళ డెమోక్రసీలో రిగ్గింగ్ అంటే
మన  reaction ఇంతేనా?
(frows)
Ballet sign చేసి పక్కకు తప్పుకో
Logical గా అయితే ఈ ఒక్క బూతే కాదు
మొత్తం ఎలెక్షన్ ఆపాలి!

Dasaradh holds his head, Vijay Kumar smirks at Abhi

COLLECTOR VIJAY
హహ.. ఆ sangathi ఇక్కడ కాదు raa, వెళ్ళి
ఎలక్షన్ కమిషన్ తో  report chey!

Abhi looks the media cameras

ABHI
వాళ్ళతోనూ మాట్లాడుతున్నా! ఓటు మిస్సవ్వడానికీ
రిగ్గవ్వడానికీ చాలా తేడా ఉంది!Logical గా
ఒక్క ఓట్ రిగ్ అయినా దాన్ని democracy
అనరు!
(MORE)

ABHI (CONT'D)
ఒక్క murder తప్పు కానప్పుడు వంద murder లు కూడా తప్పు కావు! okka votey రిగ్ ayyindhani guarantee ఏంటి? ఒక్క బూత్ అని guarantee ఏంటి? Hundred percent rigging free election is the very foundation of any democracy! !
(turns to collector)
In-charge గా కనీసం ఈ బూత్ ayina disqualify చెయ్యండి!

Collector looks at Dasaradh

COLLECTOR VIJAY
మీవాడే కదా వీడు..

Dasaradh drops his head, collector Vijay approaches Abhi

COLLECTOR VIJAY (CONT'D)
(firm)
Maryadha gaa Tendered ballet సంతకం చేసి bayaldheripo! లేదంటే urban naxals అని case బుక్ చేసి అందర్నీ లోన తోస్తా ! You know what that means right? నీ MIT admission, American dreams మొత్తం నాశనం అవుతాయ్! Get the hell out of here!

Beat

COLLECTOR VIJAY (CONT'D)
Get the hell out of here!

Collector turns to his convoy,

ABHI
సిగ్గెయ్యట్లేదా aa maatanadaaniki?

Beat.

Collector Vijay turns to Abhi feeling the jab, Dasaradh is tensed

ABHI (CONT'D)
As a colector you are the supreme authority of the district!! మీరు బుక్ చెయ్యాల్సింది పోలీసుల ముందే మా మీద చెయ్యి చేసుకున్న ఆ రౌడీల్ని! అర్బన్ naxals అంటే వాళ్ళు!
(MORE)

ABHI (CONT'D)
వాళ్ళని protect చేస్తూ మమ్మల్ని బెదిరిస్తారా?
ఆ రౌడీల్లా behave చెయ్యడానికి సిగ్గులేదూ?

Police move forward to act, collector motions them to hold back. Collector walks to Abhi, politely puts an arm around Abhi's shoulder walks him aside,

COLLECTOR VIJAY
కాసేపు ఎమోషన్స్ పక్కన పెట్టి
మాట్లాడుకుందాం..

Collector Vijay buttons up Abhi's shirt

COLLECTOR VIJAY (CONT'D)
nuvannatu, నాకు సిగ్గు లేదు! నాకే కాదు,
అక్కడున్న మీ నాన్నకూ లేదు..

COLLECTOR VIJAY (CONT'D)
చుట్టూ ఉన్న Policulevariki లేదు!
రాజకీయ నాయకుల తొక్కుడికి అలవాటు పడ్డ నా
లాంటి ఏ civil servant కీ లేదు! nuvvu
indaka annattu ఆ రౌడీలకూ మాకూ తేడా
లేదు!

Moment..

COLLECTOR VIJAY (CONT'D)
తమ్ముడూ, దేశంలో ప్రతి ఒక్కడు engineering
చదివితే ఎంతొస్తుంది, medicine చదివితే
ఎంతొస్తుంది, MBA చేస్తే ఎంతొస్తుందని లెక్కేసుకుని
life plan చేసుకుంటారు! కానీ IAS రాసే
ప్రతి వాడూ దేశాన్నేదో
uddharincheddhamani రాస్తాడు! లోనకొచ్చిన
ఆర్నెల్లకే, ఇప్పుడు నువ్వడుగుతున్నావే, ఆ సిగ్గుని
చంపుకుని బతకడం ఎలాగో నేర్చుకుంటాడు!
బయటనుండి రాళ్ళెయ్యడం కాదురా, లోనకొచ్చి
మాలా బతికితే తెలుస్తుంది!

Beat.

COLLECTOR VIJAY (CONT'D)
ఈ బూతు విశాఖా వాణిది! ఆపితే నాకు రిస్కు,
ఆపాలని చూస్తే నీకు రిస్కు!
(MORE)

COLLECTOR VIJAY (CONT'D)
So, ఈ one side war లో life నాశనం
చేసుకోకుండా, flight ఎక్కి బయల్దేరు! వారం
రోజుల్లో పోతున్నావ్, పోయే వాడివి పోయినట్టే
ఉండు! పారిపోయే వాడికి ఈ కుళ్ళు గురించి
మాట్లాడే అర్హత లేదు!

(*taps on his cheek*)

Collector walks away as Abhi stand frozen and challenged.

Dasaradh approaches, places tender ballet in Abhi's hand and offers a pen, Abhi raises the ballet paper looking at Dasaradh andtears it on his face intently..

Music kicks in...

J-CUT

SC-6 INT/EXT. MULTIPLE - D/N: THE TANK MAN (TITLES)

A bunch of students are singing on the street by the cricket ground; a wordy song (refer link in notes). Abhi is sitting on the wall, lost in thought, watching the street concert while friends are playing cricket in the background.

Visuals inter-cutting under the theme “the evolution of social systems" projecting historical images of the French, American, Russian and Indian revolutions ..The musical title sequence ending with the famous “tank man” image from Tiananmen Square protests.

**పల్లవి** :
నా ప్రాణంలోని ప్రాణం
నా దేహంలోని దాహం
నా మౌనం పాడే గానం
నా ప్రశ్న సమాధానం
అది అందమైన అందరాని కన్నెరా
లక్ష అక్షరాలు రాయలేని కవితరా
ఈ ప్రపంచమే కోరుకునే అతివరా
పెను విప్లవాల విశ్వకన్య స్వేచ్ఛరా
నా కళ్లలోన రంగుల కలరా
నా ఊహలకే ఉనికే తనురా
నా బతుకులోన భాగం కదరా
నా ఊపిరికే అర్థం తనురా

**చరణం-1**:
తెల్లవాడినెదురించి నల్లని చీకట్లనుంచి
పిల్లను విడిపించి తెచ్చి సంబరాలు చేసుకుంటే
(MORE)

చరణం-1: (CONT'D)
అంతలోనే తెలిసిందది మాయమైపోయిందని
ముందుకన్న ముప్పువున్న
పంజరానా వున్నదని
అసలెక్కడుందో తెలియకుంది చూడరా
అదిలేక మనిషికింకా విలువేదిరా
ఏ పోరాటంతో దానిని (స్వేచ్ఛను) చేరాలిరా
ఏ ఆయుధంతో దానిని (స్వేచ్ఛను)గెలవాలిరా

**చరణం-2**:
అనాదిగా ఎవడో ఒకడు అధ్ది నాకే సొంతమంటూ
నియంతలై నిరంతరం చెరలో బంధించినారు
రెక్కలనే విరిచేసి హక్కులనే చెరిపేసి
అడిగే ప్రతిఒక్కడ్నీ అణిచి అణిచి వేసినారు
నరజాతి చరిత్రలో నలిగి పోయేరా
చల్లారని స్వాతంత్ర్య కాంక్ష స్వేచ్ఛరా
నరనరాల్లోన ప్రవహించే ఆర్తిరా
కనిపించకనే నడిపించే కాంతిరా

నా ఊపిరాగి పోయేవరకు
నా ఉనికి మాయమయ్యేవరకు
నా కట్టె కాలిపోయేవరకు
నేను మట్టిలోన కలిసే వరకు..

FADE OUT.

Rain and cloud crackle, door banging sound on blank screen..

DASARADH (O.S.)
డోర్ తియ్యరా మొండి వెధవా! ఈ వర్షం లో
Hyderabad చేరడానికి ఏడెనిమిది గంటలు
పడుతుంది!

FADE IN:

SC-7 EXT. DASARADH HOME - N/RAIN: UNDER THE RAIN/ABOVE DASARADH

Dasaradh rushes down to the drive way under pouring rain and stand looking up at Abhi,

DASARADH
Rey.. ఎవడో ఏదో కూశాడని పంతంతో జీవితం
నాశనం చేసుకుంటావా?
(MORE)

DASARADH (CONT'D)
(pleads)
నా మాట విని దిగరా..

Abhi is sitting on the parapet wall, holding an umbrella, lost in deep thought. On the drive way, an innova is loaded with luggage

DASARADH (CONT'D)
MIT వదులుకుని IAS లో చేరి ఏం పీకుతావురా?
నీ చాదస్తానికి ఎవడో ఒకడి చేతిలో చస్తావ్,
లేదంటే పిచ్చెక్కి ఎర్రగడ్డకెళ్తావ్!

KAMALA (50) rushes out with an umbrella to cover Dasaradh

DASARADH (CONT'D)
అమెరికా అనగానే ప్రశాంతంగా బ్రతుకుతాడులే
అని పండగ చేసుకున్నాను, మళ్ళీ మునగ
చెట్టెక్కాడు, నువ్వైనా చెప్పవే..
(looking at kamala)

KAMALA
IAS interview లో ముగ్గురికి ఒకరే సెలెక్ట్
అవుతారంట కదండీ! Fail అవ్వొచ్చేమో,
ఇప్పుడే ఎందుకంత కంగారు?

Dasaradh pities her innocence

DASARADH
mains exam లో అయిదొందలకి ఒకడే పాస్
అవుతాడు! అర interest తో అదే పాస్
అయ్యాడు, ఈ interview ఒక లెక్కా ?

Dasaradh pushes  her away in frustration

DASARADH (CONT'D)
నన్ను తడవనీ, నువ్వెళ్ళు లోపలికి!

Umbrella drops on the road, Kamala rushes back inside. PAVANI (30) is watching the drama while feeding ARYA (10)--who has a band-aid across his nose--as Dasaradh pleads in softer tone,

DASARADH (CONT'D)
ఈ decision గురించి రేపు నువ్వే బాధ
పడతావ్, దిగరా..

ABHI
(cold tone)
కనీసం బాధపడే వరకన్నా try చెయ్యనీ మిస్టర్ దశరధ్! పాతికేళ్ళొచ్చాయ్, నా బతుకు నన్ను బతకనీ!

DASARADH
అయిదేళ్ళ వయసు నుంచి అదే చేస్తున్నావ్ కదరా? నీ టెంపర్ కి ఈ ఫీల్డ్ పనికి రాదురా! Flight miss అవుతావ్, దిగరా

Pavani hollers from inside

PAVANI
నాన్నా, ఆపు! వాడు డాబా నుంచి flight లో వెళ్ళినా ఇప్పుడు flight అందుకోలేడు! అనవసరంగా జ్వరం తెచ్చుకోకు!

Dasaradh looks at his watch and drops shoulders helplessly and stares at Abhi.

Abhi jumps down, picks up the umbrella and holds it for Dasaradh,

ABHI
ప్రపంచంలో అందరికన్నా నా గురించి ఎక్కువగా తెలిసిన మనిషి మీరు, టైమ్ కి టిక్కెట్ cancel చేసుంటే లక్ష రూపాయలు మిగిలేది! అది మాత్రం నా అకౌంట్ కాదే!

Dasaradh angrily goes to the Innova, opens the trunk, drags the suitcases down and drops them on the ground

DASARADH
అమెరికా వెళ్ళట్లేదంటే ఇంట్లో అడుగు పెట్టకు!

Dasaradh snatches the umbrella from Abhi and walks inside furiously,

KAMALA
(at the door)
అదేంటండి..?

Dasaradh shuts the door harshly, Abhi is left out as neighbours stare.

He picks the bags looks at Deepak who's witnessing the drama from adjacent balcony

ABHI
ఎరా, మీ penthouse rent కిస్తావా? మీ
ఇంట్లో మా నాన్న నస ఉండదు కాబట్టి ఒక
రెండు వేలు extra ఇస్తా!

DEEPAK
ఏడ్వావ్ లే తగలడు

Abhi walks to Deepak's house with luggage.

Cut to ladies dispersing from balconies,

AUNTY 1
అబ్బా కొడుకులు మళ్ళీ మాట్లాడుకుంటారంటావా?

AUNTY 2
ఈ సీరియల్ పదేళ్ళ నుంచి చూస్తున్నాం, పొద్దున
coffee టైమ్ కి చూడు!

CUT TO : COFFEE CUPS

SC-8 EXT. DASARADH HOME/TERRACE - DAY : FATHER/SON JUGALBANDHI

Couple of coffee cups on either side of the terrace wall, couple of hands picking them in sync while we hear them read

(Dasaradh and Abhi are reading newspapers sitting on adjacent terraces, their voices are racing to counter each other like a jugalbandhi. Dasaradh's district edition is titled "yuvakuni unmadam" and Abhi's edition "idi prajasvamyama?)

ABHI
"ఇది ప్రజా స్వామ్యమా?"; గత వారం జరిగిన
ఎన్నికల్లో Booth open అయిన గంట లోనే తన
ఓటు రిగ్ అయిన యువకుడు విసిరిన ప్రశ్న ఇది!
డెబ్బై మూడేళ్ళ ప్రజా స్వామ్యంలో కనీసం ఇప్పటికి
ఓటు guarantee లేదా అని ఎన్నికల సంఘాన్ని
నిలదీసిన ఒక యువకుడు!

DASARADH
"పొగరా మూర్ఖత్వమా!" ఒక్క ఓటు తప్పినందుకే
మొత్తం వ్యవస్థను తిట్టడం ఆ యువకుని
మూర్ఖత్వం !
(MORE)

DASARADH (CONT'D)
వ్యవస్థ గురించి practical knowledge లేని
ఇలాంటి మూర్ఖులు దేశం వదిలి పారి పోవడామే
దేశానికి మంచిది!

ABHI
వ్యవస్థ మీద మండి పడ్డ ప్రతాడ్నీ anti-
national అని చెప్పి దేశం నుంచి
తరమెయ్యడానికి దేశం ఏమీ ఒకడబ్బ సొత్తు
కాదని, ఆ యువకుని వాదన!

DASARADH
అలా మండి పడితే తగలడేది మనమేనని ఆ
తండ్రి ఆవేదన!

DEEPAK
(interferes)
ఎక్కడుందిరా ఈ news అంతా?

Abhi closes paper to look at Deepak

ABHI
ఆ..అచ్చవకుండా ఆగి పోయిన news లే!

Abhi is interrupted by a scream, looks down to notice Pavani ruthlessly beating Arya, with a cane.

ABHI (CONT'D)
(screams)
ఏయ్.. అక్కా...ఏంటది?...ఆపు!

Abhi rushes down,

SC-8A EXT. DASARADH HOME/PATIO - DAY: THE LITTLE MONSTER

Abhi snatches the cane away from Pavani and guards Arya,

ABHI
sense లేకుండా గొడ్డుని బాదినట్టు
బాదుతావేంటి?

PAVANI
వాడేం చేశాడో నువ్వే అడుగు!

Arya is crying incessantly, with a band-aid on his nose

PAVANI (CONT'D)
ఆ ముక్కు క్రికెట్ ఆడుతుంటే పగిలింది కాదు!
స్కూల్ లో ఎవడితోనో గొడవ పడ్డాడు!
(MORE)

PAVANI (CONT'D)
Parents వస్తే కానీ స్కూల్ లో allow చెయ్యరని చెప్పి ఆ బస్సోడు ఎక్కించుకోకుండా వెళ్ళి పోయాడు!

School Bus taking turn at the corner

ABHI
అంద్కుకని, కొట్టి చంపేస్తావా? Terrorist లు ఎక్కడో లేరు, అమ్మా నాన్నల రూపంలో ఇంట్లోనే ఉంటారు!

DASARADH
(distant)
ఆ..ఆ ఎదవ coaching ల వల్లే, ఆడలా తయారయ్యాడు!

Abhi ignores Dasaradh and looks at Pavani,

ABHI
నువ్వు  వెళ్ళు, నేను తీసుకెళ్తా!

Pavani drops the cane and walks, Abhi turns to Arya who seizes crying at once

CUT TO PRINCIPAL ROOM

SC-9 INT. ST XAVIER / PRINCIPAL OFF - DAY: PUZZLING FAMILY PHOTO

ABHI WALKS INTO THE PRINCIPAL ROOM WITH ARYA..

Principal is waiting for their arrival, with bated breathe and angry face motions Abhi to enter. MYRA (24), PETE (11) and PRIYA (10) are seated in front of the Principal.

Abhi could not control his attention to Myra who is looking pretty, groomed and composed. As Abhi takes a seat facing perpendicular to her, he is puzzled by Priya being blonde and Pete being an Indian. Pete has a similar band-aid on his nose

MYRA
మీ అబ్బాయా?

Abhi is offended

ABHI
మీ పిల్లలా?

MYRA
వాళ్ళ అత్తయ్యని!

ABHI
నేను వాళ్ళ మావయ్యని
(turns to principal)
చెప్పండి!

Myra places a greeting card in Abhi's hand

Abhi opens the card, a romantic tune plays. He reads the text on the card;

ABHI (CONT'D)
I love you . If you love me, circle YES, if you don't, circle NO.

Shocked and puzzled, Abhi looks at Myra. She understands his misunderstanding

MYRA
హలో, అది మీక్కు కాదు! మీవాడు మా అమ్మాయికిచ్చిన గ్రీటింగ్!

Abhi looks at Arya, Arya drops his head,

Abhi places the card back on table and looks at Myra

ABHI
సరే ఏం చేద్దాం ?

PRINCIPAL
ఏం  చేద్దామంటారేంటండి వాడి చెంపలు పగలగొట్టకుండా ?

Beat

ABHI
చెంపలు పగలగొడితే వాడి feelings చచ్చిపోతాయా సర్?

Principal is baffled, Myra mumbles,

MYRA
(aghast)
Unbelievable!! ఇలాంటి పెంపకం వల్లే, దేశంలో రేప్ లు పెరిగి పోతున్నా య్!

ABHI
(conscious of children)
Excuse me..

There is protest in Abhi's voice

ABHI (CONT'D)
Accent చూస్తే అమెరికా లో పెరిగినట్టున్నారు, India కన్నా అమెరికాలోనే రేప్ లెక్కువ, అక్కడ రేపిస్ట్ లని ఎవరు పెంచుతున్నారండి?

Myra dodges the question, Abhi picks up the greeting card

ABHI (CONT'D)
(pointing on "yes")
ఇది సర్కిల్ చేసిందెవరు?

Priya confessingly raises her hand,

ABHI (CONT'D)
అది చూసి వీడు
(pointing to Pete)
వాడి ముక్కు పగల గొడితే వాడు వీడి ముక్కు పగలగొట్టాడు, అంతేనా?

ARYA
Pete ని కొట్టింది నేను కాదు!

Priya raises her hand again.

Myra can't believe it, Principal drops jaw

ABHI
ఇప్పుడేమంటారు?

Myra does not have answer and so is the principal

ABHI (CONT'D)
ఇందులో మీరు shame feel అవడానిక్కూడా ఏం లేదండి! వాళ్ళ mind లో ఉన్న love వేరు, మీరనుకుంటున్న love వేరు! వాళ్ళ దృష్టిలో love అంటే ఇష్టం! పెరిగే కొద్దీ పిల్లలు ఒక్కో వయసులో ఒకో relationship గురించి నేర్చుకుంటారు! అవి మనం ఎంత pure గా చూస్తే వాళ్ళూ అంతే pure గా చుస్తారు! ఆ sense లేని పెంపకంలోనే, rapist లు పెరిగేది!

Myra can't deny Abhi's logic and principal can't accept it

ABHI (CONT'D)
(amending tone)
Of course ఈ logic లు, లొసుగులు మీకు సోదనిపించచ్చు.. అరేయ్ Arya, aunty కి sorry చెప్పి మళ్ళీ ప్రియాతో మాట్లాడనని promise చెయ్!

Arya gets on his feet,

ARYA
I am sorry, I will not...

MYRA
(interrupts)
It's ok! Pete, ఆర్యాని కొట్టినందుకు నువ్వే సారీ చెప్పు!

Principal is confused. Pete looks at Arya and reluctantly,

PETE
Sorry!!

PRINCIPAL
(agitated)
మీరు సారీ చెప్పడమేంటండీ? ఇలాంటి ఎదవల్ని తాట తీసి రోజంతా school మధ్యలో ఒంటి కాలి మీద నుంచోబెట్టాలి! లేదంటే రేపొద్దునే అబ్బాయిలందరూ లెటర్లు పట్టుకుని అమ్మాయిల వెంట బయల్దేర్తారు!

ABHI
సర్ మీరు punish చేసి publicize చేస్తేనే అలా జరుగుతుంది! లవ్వనే మాటకి అర్ధం కూడా తెలీదు వాళ్ళకి, అలా వదిలేస్తే ఏం కాదు సర్!

PRINCIPAL
I don't approve of this settlement.
(writes on pad)
I am suspending this boy with immediate effect!

Myra interrupts,

MYRA
No need. I am withdrawing my complaint!

Beat.

Principal is stumped,

Myra gets up to leaves with children,

Abhi gazes at the principal with a clear mind.

ABHI
మీ ఇంట్లో frustrations అన్నీ స్కూల్ కి
మోసుకురావద్దు సర్?

Abhi rushes and crosses path with Myra to take his chances

ABHI (CONT'D)
Hi, my name is Abhi.

MYRA
I'm Myra

ABHI
If you don't mind, can we spend
some time?

MYRA
(fending off)
pardon me..

Abhi manages to divert his pass

ABHI
I mean...మీ పిల్లల్తో నేను, మావాడితో మీరు,
కాసేపు టైమ్ spend చేద్దామా అని..

A moment

MYRA
fine

As they walk out like a family, Principal murmurs

PRINCIPAL
family family డేటింగా?

SC-10 INT. ST XAVIER / SCHOOL LAWN - DAY: KNOWING EACH OTHER

Abhi, accompanied by Pete and Priya sitting on a bench, is gazing at Myra who is talking to Arya sitting on another bench far away in the lawn,

PETER
(stiff)
What do you want to talk?

Distracted, Abhi looks at Pete who is staring angry

ABHI
తెలుగు రాదా నీకు

PRIYA
వచ్చు, కానీ వాడికిష్టం లేదు!

ABHI
అమ్మ నా బంగారం నీకెవరు నేర్పించారే ఇంత ముద్దుగా మాట్లాడుతున్నావ్?

PRIYA
మా నాన్న!

ABHI
ఓహో
(turns to Myra)
స్వరే మీ ఆంటీ ఏం చదువుతోంది? ఎన్ని రోజులుంటిందిక్కడ?

PRIYA
Myra aunty Trinity college లో music student! Daddy research trip నుంచి తిరిగొచ్చే వరకు ఇక్కడే ఉంటుంది! తరువాత అమెరికా వెళ్ళి పోతాం!

ABHI
ఓ..!
(disappointed)
బుజ్జీ, నాకో చిన్న puzzle solve చెయ్యావా... నువ్వు తెల్ల, వీడు దేశీ, మీ ఆంటీ దేశీ...ఇంత చిన్న family లో ఇన్ని accidents ఎలా జరిగాయ్ నాన్నా ?

PRIYA
silly, it's so simple!

Priya explains passionately

PRIYA (CONT'D)
మా నానమ్మ Indian, మా తాతయ్య అమెరికన్! డాడీ తాతయ్యలా తెల్లగా పుట్టాడు, ఆంటీ నానమ్మలా Indian లా పుట్టింది, నేను మా డాడీలా తెల్లగా పుట్టాను, వీడు మా మమ్మీలా Indian లా పుట్టాడు!

Abhi connects the dots in his imagination

ABHI
ya, it's so simple yaa!

Priya puts up a sudden sad face

PRIYA
But my mommy is dead though!

Abhi is shocked, feels sad and hugs them both

ABHI
Oh, I am so sorry!

MYRA (O.S.)
He is a smart boy

Abhi turns to Myra approaches with Aryahearing her next to him, gets up,

ABHI
They are cute children, I am very sorry about their mother!

Myra nods gracefully, Abhi makes effort to talk

ABHI (CONT'D)
I heard you are a music student. In case మీరు లోకల్ music గురించి study చెయ్యాలన్నా or if you want to go around thelleru, please let me know, I can be of help!

Myra answers her phone,

MYRA
Ya sure, sorry, it's my fiancé, need to take this!
(on phone)
Hi Nitin

Abhi is obviously disappointed,

Myra walks away with children, talking on phone

ABHI
(gazing at Myra)
ఆంటీ ఏమీ అడగలేదు కదరా నా గురించి?

ARYA
నువ్వేం చేస్తుంటావనడిగింది!

Abhi turns to Arya attentively

ABHI
ఏం చెప్పావ్?

ARYA
MIT లో seat తెచ్చుకుని ఏలూర్లో బెవార్స్ గా
తిరుగుతున్నాడని చెప్పు!

Abhi is stumped.

Suddenly, they are distracted by crackers sounds, Abhi notices a crackling 1000 wala falling from sky, he picks Arya and moves aside. Scared, kids scream and run Helter skelter in the campus.

On the road, a wild celebration of masses, firing crackers and throwing them into the buildings around. Scared, people run inside and shut the doors.

CROWD
విశాఖా వాణి జిందాబాద్! ఆంధ్ర ప్రజా పార్టీ
జిందాబాద్! (repeat)

The school guards rush in and shut the school gates,

NEWR READER 1 (O.S.)
ఆంధ్ర సమాజం పార్టీ నుంచి విడిపోయి,
Andhra Praja పార్టీని స్థాపించి, మొదటి
ఎన్నికల్లోనే ఘన విజయం సాధించిన విశాఖా
వాణికి, దేశం నలు మూలల నుంచి ప్రాంతీయ
పార్టీలు అభినందనలు తెలియజేశాయి!

SC-10A INT/EXT. MULTIPLE - DAY: THE VICTORY MONTAGE

CUT TO CELEBRATIONS on tv: (Election results displayed ; ASP - 46, APP - 124, others: 5)

CUT TO MARKANDEYULU in front of media;

MARKANDEYULU (TV)
తెల్లేట్లో దోచుకున్న డబ్బుతో కార్యకర్తల్నీ, ఓటర్లనీ
కొని గెలిచిందండీ విశఖా వాణి! నైతికంగా చూస్తే
విజయం మాదే! EVM లన్నీ rigging
చేశారండీ, ఇది అప్రజా స్వామ్యం! ఈ
election మీద వెంటనే CBI enquiry
పెట్టాలి!

REPORTER ON TV
ఇదిలా ఉండాగా, కేంద్రంలో స్వల్ప మెజారిటీతో
గెలుపొందిన Indian Democratic Party కి
తాము మద్దతిచ్చేది లేదని శ్రీమతి విశాఖా వాణి
స్పష్టం చేశారు!
శ్రీమతి విశాఖా వాణి కుమారుడు, కైకలూరు MLA
విష్ణువర్దన్ గారిని గవర్నర్ రమాకాంత్ ప్రభుత్వ
ఏర్పాటుకి ఆహ్వానించారు!

CUT TO DIAS SEEN IN VISHAKHA VANI'S COMPOSED LEG SUGGESTION, VISHNU VARDHAN TAKING OATH

VISHNU VARDHAN
(distant, fading voice)
N Vishnu Vardhan Kumar అనే నేను,
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా, భారత
రాజ్యాంగం పట్ల పూర్తి విశ్వాసం తో, రాగ
ద్వేషాలకు చోటివ్వకుండా, సంపూర్ణ నిబధ్ధతతో,
రాష్ట్ర ప్రజలందరినీ సమానంగా పరిగణించి
అంకిత భావంతో పని చేస్తానని దైవ సాక్షిగా
ప్రమాణం చేస్తున్నాను!

PULL BACK FROM TV, REVEALING ABHI HOLDING MAKING PATTENRNS WITH MAGNETIC BALLS, DEEPAK IS FACING HIM WITH A BOOK TITLES "IAS INTERVIEW"--THE ENTIRE PENTHOUSE IS FILLED WITH WHITE BOARDS, STICK NOTES, FLOW CHARTS AND NEWS PAPER CLIPPINGS.

Deepak quizes Abhi

DEEPAK
What are the four defining pillars
of any democracy?

ABHI
Popular Sovereignty and Political
equality; ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కు
ప్రజలది! Majority rules!

CAM TRACK INTO CHAIR OVERLAP, OPENING TO SCHOOL GROUND

ABHI (O.S.) (CONT'D)
ఎన్నుకోబడ్డ ప్రభుత్వం జాతి మత కుల విబేధాలు
లేకుండా ప్రజల్ని సమానంగా పాలించాలి!

A rowdy supporter climb school gate and warns pointing finger at the Principal

ROWDY SUPPORTER
అరేయ్! మార్కండేయులు supporter కదరా నువ్వు, కొడకా ఈ రోజునుంచి స్కూల్ లూ కాలేజీలు ఎలా నడిపిస్తావో చూస్తా!

OVERLAP TRANSITION TO ABHI IN PENTHOUSE:

ABHI
Supremacy of law & Independent judiciary: చట్ట, న్యాయ వ్యవస్థలు వత్తిళ్ళకు లొంగకుండా స్వతంత్రంగా పని చెయ్యాలి!

NEWS READER (O.S)
Breaking news! ఆంధ్ర ప్రజా పార్టీ spokesperson Mr. Gullapalli Madhav Rao, executive వ్యవస్థలో తమ ప్రభుత్వం చేయనున్న మార్పులను వెల్లడి చేశారు!

FOCUS SHIFT ONTO TV, PROJECTING BREAKING NEWS

NEWS READER 2
ఈ కొత్త ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో తొమ్మిది మంది కలెక్టర్లు, ఆరుగురు SP లు, ఇద్దరు High Court judge లు బదిలీ చెయ్యబడ్డారు! ఈ విషయాన్ని మీడియా లో వెల్లడిస్తూ Mr. Madhav Rao, ఈ మార్పుల వెనక ఎటువంటి రాజకీయ దురుద్దేశమూ లేదని స్పష్టం చేశారు!

CAM TRAVELLING THROUHG WALL TO SEE VISHAKHA VANI TALKING TO VISHNU AT HOME; VISAKHA VANI BACK SHOT

VISHAKHA VANI
చెయ్యాల్సిన్న మర్డర్ లు corruption లు first మూడేళ్ళలో plan చేసుకో, చివర్లో రెండేళ్ళు ఓట్లు తెచ్చి పెట్టే పధకాల గురించి ఆలోచించొచ్చు!
(reveal Vishakha, holding green tea)
(MORE)

VISHAKHA VANI (CONT'D)
ఓటర్ చిన్న పిల్లాడిలాంటోడు, సాయంత్రం వరకూ బాది, చివర్లో ఓ biscuit ముక్క పడేస్తే ఎగిరి ముద్దెడతాడు!

CUT TO CM VISHNU IN FRONT OF MEDIA;

CM VISHNU ON TV
మజీ ముఖ్యమంత్రి issue చేసిన contracts అన్నీ అవినీతిమయం! ఆ కాంట్రాక్ట్స్ అన్నీ రద్దు చేసి, reverse tender లు జారీ చేస్తున్నాం!

REVEAL WORRIED BUSINESSMAN SITTING IN FRONT OF VISHAKHA VANI

INFRA BUSINESSMAN
Madam ఇప్పటికే thirty percent invest చేశాం! ఇప్పుడు cancel చేస్తే కంపనీలు మూసుకోవాలి మేడం! ఇలా చేస్తే కొత్త కంపెనీలు కూడా invest చెయ్యడానికి ధైర్యం చెయ్యవు! లక్షల మంది ఉద్యోగాలు పోతాయ్, economy దెబ్బ తింటుంది!

VISHAKHA VANI
economy గురించి మేం ఆలోచిస్తాం, మీరు మీ company గురించి ఆలోచించండి!

The Infra Businessman has no answer, in a compromising tone

BUSINESS
సరే ఏం చెయ్యమంటారో మీరే చెప్పండి!

Vishakha Vani looks straight into their eyes,

VISHAKHA VANI
ఆ పార్టీకి ఏం చేశారో అదే చెయ్యండి!

Businessmen look at each other, stuck and baffled. They get up, greet and walk away,

VISHNU VARDHAN
వాళ్ళన్నట్టు కొత్త investors రాకపోతే?

VISHAKHA VANI
ఇంకా మంచిది, మనమే చేసుకుందాం!

Beat.

CUT TO ABHI;

ABHI (O.S.)
Open society and Protection of fundamental Rights: వాక్కు, మత, విద్య, వ్యాపార, వృత్తి లాంటి fundamental rights ని, protect చెయ్యాలి!

J-CUT TO TINTED-GLASS FORTUNER AND THE BIKE CONVOY

A tinted-glass fortuner, preceded by a dozen bikers halt in front of "Vijaya Sunflower Oil". No one gets down from the fortuner, but the biker gang lead by Ranga enter the factory gazing at hundreds of busy workers and walk straight into the MD room

Ranga greets with a smile,

RANGA
గుణా అన్నొచ్చాడు!

MD, in fear, hesitantly requests,

MD
Oh, coffee తాగుతారేమో లోనకు రమ్మనొచ్చు కదండి?

RANGA
దిగిన సోటల్లా కాఫీ తాగితే కడుపు సెడుద్దని దిగట్ల!

Fake grin from the MD, his son is nervous as Ranga gazes around the busy factory

RANGA (CONT'D)
factory లో ఎంత మంది పని చేస్తున్నారు?

MD
అయిదు వేలుంటారండి!

RANGA
నెలకు జీతాలెంతవుతాయ్?

MD
దాదాపు మూడు  కోట్లండి!

Ranga places a business card on table

RANGA
ఆ మూడూ ప్రతి నెలా ఈ కంపెనీ అకౌంట్ లో
పడెయ్యండి, employees ని మేం supply
చేస్తాం!

MD looks blank trying to understand

RANGA (CONT'D)
అర్ధం కాలేదా? అదే.. వనరూ...మానవా...
మానవ..వనర..

OWNER SON
మానవ వనరులు, Human resources?

RANGA
Ya..అదే!

Ranga nods firmly and walks away with his coterie, leaving the MD and his son dumbfound.

OVERLAP TRANSITION TO ABHI IN PENTHOUSE;

Abhi throws the ball and catches,

ABHI
Collective Responsibility :
ముఖ్యమైన నిర్ణయాల మీద ప్రజాభిప్రాయం
సేకరించాలి, like plebiscites

CUT TO VISHAKHA VANI CLOSE;

VISHAKHA VANI
మర్డర్ చేసినా ఆర్బాటంగా చెయ్యాలి, అప్పుడే
opposition defense లో పడుతుంది!
Example; రైతుల డిమాండ్ మేరా ఏడో
contour వరకు తెల్లేరు ఆక్రమణల్ని రద్దు
చెయ్యమని గత ప్రభుత్వం court order
తెచ్చింది!

CUT TO NEWS READER ON TV;

NEWS READER 1
సుప్రీమ్ కోర్ట్ ఆదేశాలని కూడా ఖాతరు
చెయ్యకుండా మూడో contour వరకు కొల్లేరుని
ఆక్ర మించి చేపలు సాగు చేసుకోవచ్చని, రాష్ట్ర
ప్రభుత్వం వివాదాస్పదమైన కొత్త జీవోని జారీ
చేసింది!
(MORE)

NEWS READER 1 (CONT'D)
ఈ జీవోని ఆహ్వానిస్తూ మత్స్యకారులు సంబరాలు జరుపుకోగా, చుట్టూ ఉన్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు!

CUT TO AUTOMANI ON TV;

AUTO MANI (TV)
(agitated)
ఇప్పటి వరకు జరిగిన ఆక్రమణలతోనే మా బతుకులు నాశనమైనయని మొత్తుకుంటుంటే, ఇంకా ఆక్రమించుకోవడమేంటండి?? Government ఆళ్ళ చేతిలో ఉంది కదా అని ఏం చేసినా చెల్లుద్దనుకుంటున్నారేమో? ఈ ఆక్రమణల బాధితులుగా ఈ జీవోని వ్యతిరేకిస్తూ, ఈ నెల పదహారున జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రకటిస్తున్నాం!

NEWS READER 1
కొల్లేరు పరిసర ప్రాంతాల్లో పొలలు సారం కోల్పోవడానికి కారణం ఈ కబ్జాలే అని రైతుల ఆరోపణ!

CUT TO DEEPAK IN PENTHOUSE; Deepak turns to Abhi from TV

DEEPAK
అదిరా ప్రభుత్వం మారడం అంటే...పాత గూండాలు గూట్లోకెళ్ళి కొత్త గూండాలు వీధిలోకొస్తారన్నమాట!

Deepak closes the book

CROSSFADE

SC-11 INT. VARUN HOUSE - NIGHT : TWENTY THREE DAYS

EXTERIOR SHOT OF VARUN'S HOME AS WE HEAR MYRA NARRATING LION KING STORY

MYRA (O.S.)
అప్పుడు ముఫాసా cliff మీద నుంచుని, సింబాని తిరిగి చూడకుండా పారి పొమ్మన్నాడు!

PRIYA
ముఫాసా కూడా పారి పోవచ్చు కదా?

MYRA
సింబాని కాపాడటానికి enemies తో fight
చెయ్యాలి కదా?

PETE
I want to watch Lion King now

MYRA
No, కళ్ళు మూసుకుని పడుకో, పొద్దున school
ఉంది!

PRIYA
Daddy ని చూసి twenty-three days
అయ్యిందాంటే! ఫోన్ కుడా చెయ్యలేదు!

A sudden melancholy in the room. Myra notices Priya looking sad

PRIYA (CONT'D)
phone కూడా చెయ్యలేదు

Myra hugs Priya and consoles

MYRA
Daddy వెళ్ళిన చోట ఫోన్ signals ఉండవు
నాన్నా, అందుకే call చెయ్యలేదు! నువ్వేలా
miss అవుతున్నావో డాడీ కూడా అలాగే miss
అవుతుంటాడు! నువ్వు బుద్ధిగా school కెళ్తుంటే
వచ్చేస్తాడు!

PRIYA
నాకు మమ్మీ డాడీని చూడాలనుంది!

PETE
I will play the family videos

Peter hops off the bed and rushes to the laptop

MYRA
Pete late అవుతుంది  పడుకో!

Pete logs in, clicks on the "family" folder from google drive and clicks open a set of videos to play,

CUT TO VIDEO CLIP; IN THE CLASSROOM

As the entire class witness with cheers and laughs, Varun Hanson, who is on his knees in front of Radhika offfers a ring of proposal

VARUN
నేను తెలుగొచ్చిన తెల్లోడ్ని, నన్ను పెళ్ళి చేసుకుంటే
నిన్ను పువ్వులా చూసుకుంటాను, I love you
Radhika!! please accept my
proposal!

Giggles in the class, awaiting Radhika's response

RADHIKA
మా ఇంట్లో పట్టింపులెక్కువ, నీ proposal
accept చేశానంటే immediate గా ఇంట్లోంచి
గెంటేస్తారు!

Tones of disappointment and boos in the class

RADHIKA (CONT'D)
కానీ వెంటనే పెళ్ళి చేసుకుని hostel లోనే
కాపురం పెడదామంటే accept చేస్తా!

The whole class bursts into cheers with claps

VARUN
ఇక్కడ్నుంచి Straight గా registration
office కి, any problem?

Louder cheers and whistles as Radhika receives the ring.

STEP FREEZE CUTS OF SIGNING REGISTER, CHANGING GARLANDS ETC.

OUTSIDE THE REGISTER OFFICE, ACCOMPANIED BY CHEERING FRIENDS, VARUN AND RADHIKA POUTING AT THE CAMERA (FREEZE)

Priya and Pete are looking cheerfully. Tears in Myra's eyes.

Another VIDEO CLIP;

Radhika is holding the new born Pete, Varun is talking to camera, his family is on a laptop skype video

VARUN (VIDEO) (CONT'D)
Mom this is for you, you have to
name him

FEMALE VOICE
వాడు పక్కా Indian లా పుట్టాడు, so I
will name him Peter Hansen!

MYRA (VIDEO)
Mom, you are punishing him!

Everyone bursts into laughter,

Peter is cheerful seeing the video, Myra is lost and worried,

VIDEO CLIP;

Radhika is holding another baby (Priya), Varun is holding one year old Pete

VARUN (VIDEO)
This one is for you dad,

MALE VOICE (VIDEO)
Well, I leave her to Myra

MYRA'S VOICE (VIDEO)
Ok, since she is born a blonde, I will name her Priyanka!

VARUN (VIDEO)
All right Priya it is!

Priya is blushing. Peter clicks on another video

This time the visuals are sad and gloomy. Radhika is lying on bed in a vegetative state. It's a devastating visual. Pete and Priya are standing on either side of the bed

VARUN (VIDEO) (CONT'D)
Radhee, can you recognise Pete?
Radhee, can you see Priya?

Myra shuts down the laptop and hugs them both caressingly.

MYRA
Enough! Now go to bed! సండే Bird sanctuary కి తీసుకెళ్తా if you behave!

Myra watches Pete and Priya run to the bed and tuck themselves under the blanket.

In a moment, she gets up and walks into the balcony with a cell phone.

SC-12 EXT. MYRA HOME BALCONY/HOSPITAL CORRIDOR - NIGHT : THE CLUE

Myra waits for answer

NIDHI (O.S.)
Myra hi, any news?

MYRA
No...

NIDHI
పోలీసులేమంటున్నారు?

MYRA
as usual, వెతుకుతున్నాం అంటున్నారు

NIDHI
Oh, God

MYRA
హాస్పిటల్ నుంచి ఏమైనా clues దొరికాయా?

NIDHI
Nothing ya. I will let you know if
I find anything

Myra is about to hang but hears Nidhi hollering

NIDHI (O.S.) (CONT'D)
Myra...

Myra puts the phone back in her ear

MYRA
Yes

NIDHI
మీ అన్నయ్య missing కీ దీనికీ connection
ఉందో లేదో తెలీదు కానీ, Varun miss అయిన
రోజున గుణా అనే ఒక రౌడీ Varun ని
consultation కి visit చేశాడని nurse
చెప్పింది!

INTER CUTS: GUNA'S TINTED GLASS FORTUNER ENTERING THE COLLEGE COMPOUND, GUNA (BACK-SHOT) WALKING IN CORRIDORS ALONG WITH RANGA AND HALF-A-DOZEN GOONS, OPENS AN OFFICE DOOR AND STAND IN FRONT OF VARUN...

MYRA
Are you sure?

NIDHI
Yes, ఇన్ని రోజులు its just a patient visit అనుకున్నాను, కానీ ఇప్పుడాలోచిస్తుంటే కొంచెం డౌటొస్తోంది

Myra's mind is racing with doubts (BGM graphs)

SC-13 INT. SP OFFICE - DAY : A COVER UP ?

SP GOPAL RAO (40), is listening intently

MYRA
miss అయిన ముందు రోజు వరుణ్ కలెక్టర్ ని కలిశాడు, miss అయిన రోజున గుణా అనే రౌడీ వరుణ్ ని కలిశాడు! ఇది kidnap అయ్యుండొచ్చని ఎందుకనుకోవట్లేదు మీరు?

SP answers with ease

SP GOPAL RAO
Kidnap చేసినట్టు సాక్ష్యాలు లేవు కాబట్టి! గుణా మీద "shoot at sight" order ఉంది మేడం, మీరు చెప్పినట్టు public గా తిరగడు! Appointment record ప్రకారం ఆ టైమ్ లో వచ్చిన పేషెంట్ పేరు రంగా!

MYRA
public గా తిరగడన్ని మీర్తే అన్నారు, అలాంటప్పుడు తన పేరుతో appointment ఎందుకు తీసుకుంటాడు?

Beat

MYRA (CONT'D)
(suspicious)
I think you guys are trying to cover up something..

SP stares at her offended

SP GOPAL RAO
అంటే? ఏంటి మీ ఉద్దేశం? నేనూ, కలెక్టర్ గారూ ఆ రౌడీతో కలిసి మీ అన్నని kidnap చేశామా?

Beat.

Thinking for a beat, Myra feels what he said could really be the uncomfortable truth,

Feeling scared, Myra gets up and walks out of the room.

SC-14 INT. US CONSULATE - DAY : HELP...

SUPER : US CONSULATE GENERAL, HYDERABAD

A white lady talking to an officer inside holding a document folder, comes back to the client window and talks from inside,

CONSULATE LADY
Since your brother is an Indian citizen, there is nothing we can do about it. You must seek local authorities help.

MYRA
I lost hope on the local authorities mam, it's been twenty-five days since he disappeared!

CONSULATE LADY
I feel for you, I am really sorry, there is nothing we can do about it! And as I mentioned, for the children's custody, we need parent signatures or else, sorry to put it this way, their death certificates!

Myra is evidently heartbroken, she collects herself, picks the documents and walks to the kids waiting in the lounge.

Myra exits the consulate with kids, looking desolate.

SC-15 EXT. ABHI STREET - DAY: GUNA…

We see a shamyana in front of a new house, bustling with guest movements.

The tinted glass fortuner, surrounded by a bunch of bikes is parked opposite to the house.

Abhi and deepak enter the street on a bike. Abhi is holding a pile of books in delicate balance, seated behind,

DEEPAK
అరే written exam అయ్యింది, interview కి కూడా ఇన్ని పుస్తకాలు చదివి సావాలా?

ABHI
(panic)
interview కంటూ separate గా syllabus ఉండదురా...అందుకే ఇన్ని చదవాల్సుంటుంది,

DEEPAK
ఇప్పుడర్థమైంది! నేనిలాంటి torture exams ఎందుకు రాయట్లేదో
(detracts)

ABHI
అరే..రే...

Their bike detracts and skids off the road as the shamyana collapses and blocks their way

Abhi and Deepak gather themselves and check for injuries. Furniture is being flung onto the road followed by commotion and arguments in front of the house, witnessed by dozens of guests.

Automani and his father (NARAYANA, 60) are argueing with Ranga and his gang, displaying documents,

NARAYANA
(pleading)
మా బతుకులకి వ్యవసాయం దూరం చేశారు! రాత్రింబవళ్ళు ఆటో తోలి కట్టుకున్న ఇంటిని కూడా లాక్కుంటున్నారు, నాశనమై పోతార్రా!

AUTOMANI
దమ్ముంటే నీ original document చూపీరా, xerox కాదు! ఇదిగో, నా original document చూసుకో!

RANGA
(looks at the ladies)
మాదీ ఒరిజినలే, ఏయ్..ఆ ఆడంగులందర్నీ బయటకు గెంటండ్రా!

AUTOMANI
(warns)
రేయ్ నా కొడకా ఆడాళ్ళని ముట్టుకున్నారంటే నరికేస్తా! దొంగ document పట్టుకొచ్చి దౌర్జన్యం చేస్తావేంట్రా? నీ document లో దమ్ముంటే కోర్ట్ order తో రా!

RANGA
(pushes him away)
కోర్ట్ కెళ్ళాల్సింది నువ్వు రా!

Abhi taps on Ranga's shoulder

ABHI
అన్నా ఓసారి document చూడొచ్చా?

Ranga looks sizing up Abhi

RANGA
నువ్వెవడ్రా? సుట్టామా?

